COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 03 మే, 2023.**

## అరెస్టులకు ఖండన

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న రాస్తారోకోలను అడ్డుకొని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ నిర్బంధం ప్రయోగించి అరెస్టులు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమానికి నాయకత్వం వహించి నడపాల్సిందిపోయి నిర్బంధానికి పూనుకోవడం రాష్ట్రానికి సిగ్గుచేటు. అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమం జరగనీయకుండా పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేశారు. విజయవాడలో అరెస్టు అయిన వారిలో సిపిఐ(ఎం) నాయకులు వి.శ్రీనివాసరావు, సి.హెచ్.బాబూరావు, ప్రభాకర్‌రెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ఐఎఫ్‌టియు నాయకులు పి.ప్రసాద్, ఎంసిపిఐ నాయకులు వెంకటరెడ్డి, మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసు ఉన్నారు. ప్లాంట్ పరిరక్షణకు పోరాడుతున్న వారిపై నిర్బంధం ప్రయోగించి కేంద్ర బిజెపి ప్రభుత్వ కుయుక్తులకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలకడం గర్హనీయం.

రాష్ట్ర ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును తెగనమ్మడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. స్టీల్‌ప్లాంటుకు ముడిసరుకు, వనరులు అందకుండా చేసి ఇబ్బందులపాలు చేస్తున్నది. 811 రోజులుగా కార్మికులు తమ నిరసనలను తెలియజేస్తూనే ఉన్నారు. వారి పోరాటానికి సంఘీభావంగా ట్రేడ్ యూనియన్లు, వామపక్షాలు, ప్రజా సంఘాలు మే 3వ తేదీన రాస్తారోకోలు జరపకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిన్న రాత్రి నుండే ట్రేడ్ యూనియన్‌లు, ప్రజాసంఘాల నాయకులను హౌస్ అరెస్టులు చేశారు. ట్రేడ్ యూనియన్ నాయకులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఐ(యం.యల్) నాయకులు హరినాథ్, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులను గృహ నిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో ఉత్తరాంధ్రలో ట్రేడ్ యూనియన్, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక, ఉద్యోగ సంఘాలతోను, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరపాలి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. అరెస్టు చేసినవారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

J. Jayaram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి